అనీమియాపై అవగాహన అవసరం

● డీఎంహెచ్‌వో స్వరాజ్యలక్ష్మి

మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో స్వరాజ్యలక్ష్మి

నాగర్‌కర్నూల్, మార్చి 24: సికిల్ సెల్ అనీమియాపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని డీఎం హెచ్‌వో స్వరాజ్య లక్ష్మి అన్నారు. సోమవారం జిల్లా కార్యాలయంలో అనీమియాపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సికిల్ సెల్ అనీమియా జన్యుపరమైన లోపంతో తల్లిదండ్రుల నుంచి పిల్లలకు సంక్రమిస్తుందన్నారు. సాధారణంగా ఎర్ర రక్తకణాల జీవితకాలం 120 రోజులు ఉంటుందని, కానీ సికిల్ సెల్ వ్యాధితో బాధపడే వారికి ఎర్ర రక్త కణాల జీవితకాలం 10-20 రోజులు మాత్రమే ఉంటుందన్నారు. వీరు తరచుగా రక్త హీనతతో బాధపడుతుంటారని, శరీరంలో వివిధ అవయవాలకి రక్త ప్రసరణలో అడ్డంకులు కలగడంతో అవయవాలు ప్రభావితమవుతాయని, తరచుగా తీవ్రమైన నొప్పులతో, అంటు వ్యాధులకు గురవుతారన్నారు. ఈ వ్యాధి గిరిజనులలో ఎక్కువ ఉంటుందన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 59వేల 154 మంది గిరిజనులకు సికిల్ సెల్ పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. వారికి ఐడెంటీ కార్డులు కూడా ఇచ్చామని, రాష్ట్ర శిక్షకులు ఆంకో హిమటాలజిస్ట్ డాక్టర్ రాధిక బాధితుల, లక్షణాలు, ఎముక మజ్జ మార్పిడి గురించి వైద్యాధికారులకు అవగాహన కల్పించారు. రాష్ట్ర శిక్షకుడు డాక్టర్ మధువరుణ్ బాధితుల ఫోలో అప్స్, వారి తల్లిదండ్రులకు ఎటువంటి పరిస్థితులు ఉన్న వెంటనే డాక్టర్లకు కలవాల్సిన పరిస్థితుల గురించి వివరించారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రోగ్రాం అధికారి డాక్టర్ హీనా, డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ వెంకటదాసు, ప్రోగ్రాం అధికారి డాక్టర్ ప్రదీప్, డాక్టర్ కృష్ణమోహన్, డీపీవో రేణయ్య, డీడీఎంలు సందీప్‌రావు, నవీన, పీహెచ్‌సీల వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదులకు పరిష్కారం చూపాలి

● అదనపు కలెక్టర్ అమరేందర్

కలెక్టరేట్‌లో ఫిర్యాదులను స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్

నాగర్‌కర్నూల్, మార్చి 24 : కలెక్టరేట్‌లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి ద్వారా వస్తున్న ఫిర్యాదులకు ఎప్పటికప్పుడు పరిష్కార మార్గం చూపాలని అదనపు కలెక్టర్ అమరేందర్ కోరారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుంచి వచ్చిన 27 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఫిర్యాదుదారులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.

ఎస్పీ కార్యాలయానికి 11 ఫిర్యాదులు

జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి ద్వారా 11 ఫిర్యాదులు అందాయి. ఫిర్యాదుదారులతో అదనపు ఎస్పీ మాట్లాడుతూ సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం ఆయా ప్రాంతాలకు చెందిన పోలీస్ అధికారులకు సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.

నేడు పంచాయతీ కార్మికుల 'చలో హైదరాబాద్'

బిజినేపల్లి, మార్చి 24 : ఈనెల 25న పంచాయతీ కార్మికులు సమస్యల పరిష్కారం కోసం మంగళవారం చలో హైదరాబాద్‌కు తరలివెళ్లనున్నారు. కాగా, కార్మికులంతా సోమవారం స్థానిక ఎంపీడీవో ఖతాలప్పకు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పంచాయతీ సిబ్బంది బకాయి వేతనాలు వెంటనే విడుదల చేయాలని కోరారు. జీవో 51ను సవరించి మల్టీ పర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జశ్వంత్, శ్రీశైలం, వెంకటేశ్, మహేశ్ ఉన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

పెద్దకొత్తపల్లి, మార్చి 24: పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని కార్మిక మండల అధ్యక్షుడు బాలస్వామి అన్నారు. సోమవారం మండలంలోని పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని పంచాయతీ కార్యదర్శికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మూడు నెలల నుంచి జీతాలు లేక పోవడంతో పస్తులు ఉంటున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు చలో అసెంబ్లీకి మంగళవారం బయలుదేరుతున్నట్లు తెలిపారు.

జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

కల్వకుర్తి రూరల్, మార్చి 24: పట్టణంలోని సీకేఆర్ ఫంక్షన్‌హాల్‌లో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ రాఘవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించనున్న జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలని ఫౌండేషన్ సభ్యులు సోమవారం కోరారు. మేళాలో పలు కంపెనీల ప్రతినిధులు హాజరవుతారని, ఆసక్తి ఉన్న వారు తమ సర్టిఫికెట్ జిరాక్స్, బయోడేటాతో హాజరై జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఘనంగా వనమహోత్సవం

చంద్రాయన్‌పల్లిలో వన మహోత్సవంలో గ్రామస్తులు

చారకొండ, మార్చి 24: మండలంలోని చారకొండ, తిమ్మాయిపల్లి, చంద్రాయన్‌పల్లి తదితర గ్రామాల్లో యాసంగి కాలంలో జరిగే వన మహోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు తమ వ్యవసాయ పొలాల వద్దకు చేరుకొని గ్రామ దేవతలకు నైవేద్యం సమర్పించారు.

వెల్దండలో..

వెల్దండ, మార్చి 24: మండలంలోని కొత్త తండా, వెల్దండ తదితర గ్రామాల్లో సోమవారం ప్రజలు వన మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు ఉదయాన్నే కుటుంబ సభ్యులతో కలిసి గ్రామ దేవతలను దర్శించుకొని వ్యవసాయ పొలాల వద్దకు వెళ్లి చెట్ల కింద వంటవార్పు చేసుకున్నారు. అనంతరం సహపంక్తి భోజనాలు చేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల పెద్దలు, మహిళలు ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

EAPCET NEET
ONLINE CRASH COURSE
30 days @ Rs 8888/-
TEST SERIES
5 Grand Tests @ 888/-
50% Discount Today
Call: 8645 322 633
Jatadhara Ed Tech

WANTED
★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-330667-All

PLOT FOR SALE
★DTCP ప్లాట్స్ @ RRR జంక్షన్ కడ్తాల్, ఆమనగల్, శ్రీశైలం రోడ్ 150 గ॥ 530 Sft. 18-28 లక్షలు నెలకు 10K రెంట్. Ph: 9000250099.
NT-337315

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

పరీక్షల నిర్వహణలో సీఎస్‌లదే కీలక పాత్ర

● డీఈవో రమేశ్‌కుమార్

పరీక్ష కేంద్రం వద్ద విద్యార్థుల తనిఖీని పరిశీలిస్తున్న డీఈవో రమేశ్‌కుమార్

కల్వకుర్తి రూరల్, మార్చి24: 'పది' పరీక్షల నిర్వహణలో పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్‌లదే కీలక పాత్ర అని డీఈవో రమేశ్‌కుమార్ అన్నారు. సోమవారం పట్టణంలోని పోలీస్‌స్టేషన్ నుంచి పరీక్ష పత్రాల పంపిణీ ప్రక్రియను ఆయన పరిశీలించారు. అనంతరం అక్కడి నుంచి పరీక్ష కేంద్రాల సీఎస్, డీవోలతో సెట్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పరీక్ష కేంద్రాల్లోకి ఏ ఒక్కరూ సెల్‌ఫోన్లు తీసుకెళ్లొద్దన్నారు. పరీక్ష కేంద్రంలో విధులపై అలసత్వం వహించొద్దని, పరీక్ష కేంద్రంలోకి విద్యార్థులను తనిఖీచేసిన తర్వాతే అనుమతించాలన్నారు. సోమవారం జరిగిన ఇంగ్లీష్ పరీక్షకు జిల్లా వ్యాప్తంగా 60 పరీక్ష కేంద్రాల్లో 10562మందికిగాను 10537మంది హాజరుకాగా 25 మంది గైర్హాజరైనట్లు డీఈవో పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు.

క్రమశిక్షణతోకూడిన విద్య భవిష్యత్‌కు పునాది..

క్రమశిక్షణతో కూడిన విద్య భవిష్యత్తుకు పునాది అని డీఈవో రమేశ్‌కుమార్ విద్యార్థులకు సూచించారు. సోమవారం పట్టణంలోని ఊర్కొండ కేజీబీవీని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా అనంతరం పాఠశాల రిజిష్టర్లను పరిశీలించారు. అనంతరం 9వ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ.. వారి ప్రతిభాపాటవాలను పరీక్షించారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా కష్టపడి చదవాలన్నారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ విద్యార్థులకు నాణ్యమైన సేవలందించాలన్నారు. ఎస్‌వో శైలజ తదితరులు ఉన్నారు.

పరీక్ష కేంద్రంలో డీఈవో తనిఖీ

తాడూరు, మార్చి 24 : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న పదో తరగతి పరీక్ష కేంద్రాన్ని డీఈవో రమేశ్‌కుమార్ సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో కొనసాగుతున్న పరీక్షల నిర్వహణ తీరును పర్యవేక్షించారు. ఈ పరీక్ష కేంద్రంలో 229మంది విద్యార్థులకుగానూ 228మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని డీఈవో తెలిపారు.

ప్రశాంతంగా కొనసాగుతున్న పదిపరీక్షలు

నాగర్‌కర్నూల్ రూరల్, మార్చి 24: నాగర్‌కర్నూల్ జిల్లాలో పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయని డీఈవో రమేశ్‌కుమార్ తెలిపారు. సోమవారం నిర్వహించిన ఇంగ్లీష్ పరీక్షకు 10,562మందికి గానూ 10,537మంది హాజరుకాగా 25మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని డీఈవో పేర్కొన్నారు. కల్వకుర్తి, తాడూరు ప్రభుత్వ పాఠశాలలో కొనసాగుతున్న పదోతరగతి ఇంగ్లిష్ పరీక్షల నిర్వహణను ఆయన సందర్శించారు. పరీక్షల నిర్వహణ అధికారి రాజశేఖర్‌రావు, ఎంఈవోలు భాస్కర్‌రెడ్డి, శంకర్‌నాయక్, చంద్రుడునాయక్, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

ఏర్పాట్లు పరిశీలన

పదో తరగతి జవాబు పత్రాల మూల్యాంకనం ఏప్రిల్ 7నుంచి ప్రారంభంకానుందని అందుకు అవసరమైన ఏర్పాట్లను సిద్ధం చేయాలని డీఈవో అధికారులకు సూచించారు. పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు కానున్న పదోతరగతి జవాబు పత్రాల మూల్యాంకన కేంద్రాన్ని డీఈవో సందర్శించారు. ఇప్పటి వరకు వివిధ జిల్లాల నుంచి జిల్లాకు చేరిన పదోతరగతి జవాబు పత్రాలను భద్రపర్చిన గదికి వేసిన సీల్‌ను ఆయన పరిశీలించారు.

రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్‌లో ప్రతిభ

పెద్దకొత్తపల్లి, మార్చి 24: రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో మండల విద్యార్థి ప్రతిభ కనబర్చారు. ఈ నెల 23 నుంచి హైదరాబాద్‌లోని కొల్లూరులో కొనసాగుతున్న రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో పెద్దకొత్తపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న రామకృష్ణ తృతీయ బహుమతి సాధించి క్యాంసం పథకం సాధించినట్లు సోమవారం ఎంఈవో శ్రీనివాస్ రెడ్డి విలేకరులతో తెలిపారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థిని ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఎన్నిక

నాగర్‌కర్నూల్ రూరల్, మార్చి 24 : జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలు దిగ్విజయంగా ముగిశాయి. ఈ మహాసభలకు రాష్ట్ర ఉపాధ్యక్షుడు రజనీకాంత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మహాసభల అనంతరం ఉపాధ్యక్షుని సమక్షంలో నూతన జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా ఎండీ సయ్యద్, ఉపాధ్యక్షుడిగా శివకుమార్, జమాలుద్దీన్, ప్రధాన కార్యదర్శిగా తారాసింగ్‌నాయక్, సహాయ కార్యదర్శులుగా జశ్వంత్ ఎన్నికయ్యారు.

ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవ ర్యాలీ

ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

కోడేరు, మార్చి 24: ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని పీహెచ్‌సీ ఆధ్వర్యంలో సోమవారం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తయాబాఫిర్ దోశ్, సీహెచ్‌వో సుదర్శన్, ల్యాబ్ టెక్నీషియన్ నారాయణ, ఫార్మాసిస్టు దిలీప్, ఎంఎల్ హెచ్ శ్రీనివాస్, సురేశ్, సంతోష్ పాల్గొన్నారు.

50శాతం రాయితీతో వ్యవసాయ పనిముట్లు

అచ్చంపేట టౌన్, మార్చి 24: మండలంలోని స్మామ్ పథకం ద్వారా మహిళా రైతులకు 50 శాతం రాయితీతో వ్యవసాయ పనిముట్లను అందజేయనున్నట్లు మండల వ్యవసాయ అధికారి కృష్ణయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకానికి అచ్చంపేటకు 28 యూనిట్లకు 11.32లక్షల బడ్జెట్ కేటాయించారని ఆయన తెలిపారు. వీటిలో స్ప్రేయర్స్ బ్యాటరీ 7, ట్రాక్టర్ డ్రాన్ ఇంప్లిమెంట్స్ 4, సీడ్ కమ్ ఫర్టిలైజర్స్ డ్రిల్స్ 1, పవర్ ఆపరేటెడ్ త్రేయర్స్ 7, కల్టివేటర్స్ 3, బండ్ ఫార్మర్ 1, పవర్ వీడర్ 1, బ్రష్ కట్టర్ 1, పవర్ టిల్లర్ 1, ట్రాక్టర్ 1, స్ట్రా బెలర్ 1 అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మండలంలోని మహిళా రైతులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

ఉపాధి కూలీల పెండింగ్ బిల్లులు చెల్లించాలి

ఉప్పునుంతల, మార్చి 24: ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు పెండింగ్‌లో ఉన్న బిల్లులను చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నాగరాజు డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని కొర టికల్‌లో కొనసాగుతున్న ఉపాధి పనులను పరిశీలించి, కూలీలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. వేసవికాలంలో కూలీలకు మంచినీరు, టెంట్, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో సంఘం నాయకులు ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

కూలీల సమస్యలను అడిగి తెలుసుకుంటున్న నాయకులు

పశువుల షెడ్డు నిర్మాణానికి ప్రోత్సహించాలి

● డీఆర్‌డీవో ఓబులేశ్

తిమ్మాజిపేటలో పశువుల షెడ్డును పరిశీలిస్తున్న డీఆర్‌డీవో

తిమ్మాజిపేట, మార్చి 24: ప్రతి గ్రామంలో ఉపాధి పథకంలో భాగంగా చిన్న, సన్నకారు రైతులకు అమలులలో ఉన్న పశువుల షెడ్, పాంపాండ్లు నిర్మించుకునే విధంగా ప్రోత్సహించాలని డీఆర్‌డీవో చిన్న ఓబులేశ్ అధికారులను ఆదేశించారు. సోమవారం మండలంతోపాటు, పుల్లగిరి, తుమ్మలకుంటలలో ఉపాధి పథకంలో కొనసాగుతున్న నర్సరీలు, పాంపాండ్లను పరిశీలించారు. పశువుల షెడ్‌లు, పాంపాండ్ల ద్వారా రైతులకు అనేక ప్రయోజనాలు ఉన్నాయన్నారు. ఈ విషయం రైతులకు వివరించి, వారు ముందుకొచ్చేలా చూడాలన్నారు. వచ్చే వర్షకాలం ప్రారంభం నాటికి నర్సరీను సిద్ధంగా ఉంచాలన్నారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. ఆయనతోపాటు ఏపీవో సత్యనారాయణ, టీఏలు లక్ష్మి, తాజోద్దీన్, క్షేత్ర సహాయకుడు జోగు శేఖర్ తదితరులు ఉన్నారు.

హక్కులను అడిగితే అర్ధరాత్రి అరెస్టులా?

● సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి రామయ్య

ఆశ వర్కర్లను పోలీస్‌స్టేషన్‌కు తరలిస్తున్న పోలీసులు

పెంట్లవెల్లిలో ..

నాగర్‌కర్నూల్ రూరల్, మార్చి 24 : ఎన్నికలకు ముందు ఆశ వర్కర్లకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని హైదరాబాద్ వెళ్తున్న ఆశ కార్యకర్తలను, సీఐటీయూ నాయకులను అర్ధరాత్రి అక్రమంగా అరెస్టు చేయడం హేయమైన చర్య అని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి రామయ్య మండిపడ్డారు. ఆదివారం సాయంత్రం 6గంటల నుంచి అరెస్టులు పర్వం మొదలు పెట్టిన పోలీసులు మహిళలు అని చూడకుండా అర్ధరాత్రి వేళ ఇంటి తలుపు తట్టి అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. సమస్యలు పరిష్కరించమని అడిగితే అక్రమంగా అరెస్టు చేస్తారా అని మండిపడ్డారు. తెలంగాణ ప్రభుత్వం అక్రమ అరెస్టులు ఆపి కార్మికులు సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

పెంట్లవెల్లిలో..

పెంట్లవెల్లి, మార్చి 24: ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రశ్నించిన వారిని అరెస్టు చేయడమే ప్రజాపాలననా.. అని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఈశ్వర్ ప్రభుత్వాని ప్రశ్నించారు. ఆశావర్కర్ల సమస్యలు పరిష్కరించాలని హైదరాబాద్‌లో సీఐటీయూ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ధర్నాకు వెళ్లనియకుండా వారిని ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించడం విడ్డూరమన్నారు. ఈ అరెస్టులో ఆశా కార్యకర్తలు ఉన్నారు.

చారకొండలో..

చారకొండ, మార్చి 24: ఆశ కార్యకర్తలకు రూ. 18వేలు వేతనంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ సోమవారం చలో కమిషనర్‌రేట్ కార్యాలయం ముట్టడికి పిలుపునిచ్చారు. మండలంలోని వివిధ గ్రామాల్లో పని చేసే ఆశకార్యకర్తల ఇండ్లకు పోలీసులు వెళ్లి అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. . అనంతరం సొంత పూచికపై విడుదల చేశారు. అరెస్టు అయిన వారిలో సత్యవతి, రాములమ్మ, సువర్ణ, భాగ్యమ్మ, రాణి, సుజాత, జ్యోతి, యాదమ్మ తదితరులు ఉన్నారు.

వంగూరులో..

వంగూరు, మార్చి 24: చలో అసెంబ్లీ నేపథ్యంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఆశా కార్యకర్తలను సోమవారం తెల్లవారుజామున అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. అనంతరం వారిని సొంత పూచికత్తుపై విడుదల చేశారు. అరెస్టు చేసిన వారిలో జ్యోతి, సూర్యకళ, తిరుపతమ్మ పలువురు తదితరులు ఉన్నారు.

పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

పూర్వ విద్యార్థులతో ఉపాధ్యాయులు

నాగర్‌కర్నూల్ రూరల్, మార్చి 24: మండలంలోని మంతటి జెడ్పీ ఉన్నత పాఠశాలలో 2000-01 సంవత్సరంలో పదో తరగతికి చెందిన పూర్వ విద్యార్థులు సోమవారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా జరుపుకొన్నారు. ఈ టెన్త్ బ్యాచ్ 25 సంవత్సరాలు పూర్తి అవుతున్నందున సిల్వర్ జూబ్లీ కార్యక్రమాన్ని నిర్వహించుకొని అప్పటి ఉపాధ్యాయులను సన్మానించారు. ఉపాధ్యాయులు తిరుపతిరెడ్డి, నిరంజన్, శ్రీనివాసులు, పద్మ, పూర్వ విద్యార్థులు బుచ్చారెడ్డి, ప్రకాశ్, బాబు రవి, రామచందర్, బాలమణి పాల్గొన్నారు.

దివ్యాంగుల హక్కులకు చర్యలు తీసుకోవాలి

సమావేశంలో మాట్లాడుతున్న అడ్వకేట్ శ్రీరాం ఆర్య

బిజినేపల్లి, మార్చి 24: దివ్యాంగులు తమ హక్కులు పొందేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని అడ్వకేట్ శ్రీరామ్ ఆర్య అన్నారు. సోమవారం మండలంలోని వట్టెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామర్థ్యాన్ని పెంచుకునేందుకు పరిస్థితులు కల్పించాలని, వైకల్యం కారణంగా తక్కువగా చూడరాదని, వ్యక్తిగత స్వేచ్ఛను హరించొద్దని, అనువైన వసతులను కల్పించాలని పేర్కొన్నారు. లైంగికంగా వేధించడం వంటి ఘటనలకు పాల్పడితే ఐదేళ్లు జైలుశిక్ష ఉంటుందని, రూ.50వేల జరిమానా ఉంటుందన్నారు. సమస్యలుంటే 14416కు ఫోన్ చేయాలని, ఉచిత న్యాయ సలహాలకోసం 15100కు సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో హెచ్‌ఎం గోపాల్‌రావు, ఉపాధ్యాయుడు శ్రీనివాసులు, విద్యార్థులు ఉన్నారు.

కేబుల్ వైర్ దొంగల హల్‌చల్

వంగూరు, మార్చి 24: మండలంలోని పలు చోట్ల రైతుల వ్యవసాయ బోర్ల కేబుల్ వైర్లను గుర్తు తెలియని వ్యక్తులు అపహరించుకు పోయినట్లు రైతులు వాపోయారు. మండలంలోని గాజర, తిప్పారెడ్డిపల్లి, కోనేటిపూర్, నర్సంపల్లి తదితర గ్రామాలకు చెందిన రైతుల వ్యవసాయ బోరుబావుల వద్ద ఉన్న కేబుల్ వైర్లను ఆదివారం అర్ధరాత్రి దొంగలు కట్‌చేసి తీసుకెళ్లారు. దీంతో రైతులు సోమవారం ఉదయం మోటర్ పెట్టడానికి వెళ్లి చూసి అవాక్కయ్యారు. సుమారు 20మంది రైతుల వైర్లను తీసుకెళ్లడంతో వాటి విలువ దాదాపు రూ.2 లక్షల వరకు ఉంటుందని రైతులు తెలిపారు. అనంతరం వారు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

ఎక్సైజ్ అధికారుల దాడులు.. ఒకరిపై కేసునమోదు

లింగాల, మార్చి 24: మండలంలో ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించి ఒకరిపై కేసునమోదు చేసిన ఘటన సోమవారం చోటు చేసుకున్నది. తెల్కపల్లి ఎక్సైజ్ శాఖ ఎస్సై జనార్ధన్ మాట్లాడుతూ.. మండలంలోని చెన్నంపల్లి, పద్మన్నపల్లి, రాయవరం గ్రామాల్లో ఎక్సైజ్ అధికారులు దాడులు చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఆరు లీటర్ల నాటుసారా, 90కిలోల బెల్లం స్వాధీనం చేసుకొని ఒకరిపై కేసునమోదు చేసినట్లు పేర్కొన్నారు. సారా తయారు చేసిన క్రయ విక్రయాలు జరిపిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

వలసకూలీ మృతిపై కేసునమోదు

అచ్చంపేటరూరల్, మార్చి 24: మండలంలోని బొమ్మనపల్లిలో సోమవారం బతుకుదేరువుకు వచ్చిన వలసకూలీ మృతి చెందిన ఘటన సిద్దాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుందని ఎస్సై బి పవన్‌కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం బాపట్ల జిల్లా ఇంకొల్లు మండలం పావులూరుకు చెందిన తిరుమల శర్మ (72) మృతి చెందినట్లు తెలిపారు. 20ఏళ్లుగా బొమ్మనపల్లిలో వలసకూలీగా వచ్చి తిరుమల శర్మ కుటుంబం జీవనం సాగిస్తుంది. మృతుడి కుమారుడు శరమల శరన్ ఫిర్యాదుతో కేసునమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

సోదర ప్రేమకు ప్రతీక ఇఫ్తార్

● మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

ఇఫ్తార్ విందులో పాల్గొన్న ముస్లింలు

కల్వకుర్తి, మార్చి 24: పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు చేపట్టిన ముస్లింలు ఉపవాస దీక్షలు విరమించేటప్పుడు ఇచ్చే ఇఫ్తార్ విందు సోదర ప్రేమను చాటుతాయని మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. సోమవారం సాయంత్రం పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఏంఐఎం నాయకుడు ముస్లింలకు ఇచ్చిన ఇఫ్తార్ విందుకు మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఉపవాస దీక్షలు చేపట్టిన ముస్లింలకు పండ్లు తినిపించి దీక్షలు విరమింజేశారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీశైలం, మాజీ వైస్ చైర్మన్ షాహెద్, మాజీ వైస్ ఎంపీపీ గోవర్ధన్, కార్మిక సంఘం నాయకుడు సూర్యప్రకాశ్‌రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్‌గౌడ్, మగ్బూల్, సైదులు గౌడ్, శ్రీను, నగేశ్ పాల్గొన్నారు.

పరీక్ష కేంద్రాల తనిఖీ

పెద్దకొత్తపల్లి, మార్చి 24: మండలంలోని పది పరీక్ష కేంద్రాలను సోమవారం మండల తాసీల్దార్ జెకే మోహన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మాస్ కాఫీంగ్ అవకాశం లేకుండా చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. పది పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద మౌళిక సౌకర్యాలు కల్పించినట్లు పేర్కొన్నారు.

రెడ్‌క్రాస్ సేవలు వినియోగించుకోండి

వంగూరు, మార్చి 24: రెడ్ క్రాస్ సంస్థ సేవలను మండల ప్రజలు విని యోగించుకోవాలని జిల్లా సభ్యులు కోట్ల గౌతం సోమవారం ఒక ప్రకటనలో కోరారు. దేశ వ్యాప్తంగా, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సంస్థ అని, దీన్ని అందరూ